కేటీఆర్‌ను కలిసిన నాయకులు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కరచాలనం చేస్తున్న రాంబాబు

అచ్చంపేట టౌన్, నవంబర్ 14 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును పదర మాజీజెడ్పీ టీసీ రాంబాబు గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టి నిర్బంధించి మన గొంతు నొక్కాలనే ప్రయత్నం చేసినా భయపడే లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను, చేతగానితనాన్ని ఎండగడుతూనేఉంటామన్నారు.

టీవీ, ఫ్రిజ్ వివరాల ఎందుకు?

- ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయి

ఇప్పలపల్లిలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

తిమ్మాజిపేట, నవంబర్ 14 : సమగ్రకుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లకు ప్రజల నుంచి అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. సర్వే సందర్భంగా కొన్ని వివరాలను చెప్పడానికి ఇష్టపడటం లేదని పలువురు ఎన్యుమరేటర్లు తెలిపారు. ఇప్పలపల్లిలో ప్రజలు కొన్నివివరాలు చెప్పేందుకు నిరాకరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఇంటిలో ఫ్యాన్లు, టీవీలు, వాషింగ్‌మిషన్, తదితర వివరాలను చెప్పడంలేదని తెలిపారు. సర్వేలో కులం, పొలాలు, ఇతరవివరాలు చెబుతాం, ఇవన్ని మీకేందుకని ఎదురు ప్రశ్నిస్తున్నట్లు వారు తెలిపారు. దీంతోపాటు ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయి. మళ్లీ ఎందుకు వచ్చారంటున్నారని తెలిపారు. ప్రజాపాలన ఇచ్చినవి నెరవేర్చండి అంటున్నారని ఎన్యుమరేటర్లు తెలిపారు. దీంతోపాటు గతంలో రుణమాఫీ అయిన వారికే మళ్లీఅయ్యిందని, మాకు కాలేదంటూ ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు.

19 నెలలుగా జీతాల్లేవు..

పీఏసీసీఎస్ సిబ్బంది ఆవేదన

తిమ్మాజిపేట, నవంబర్ 14 : గొరిట పీఏసీసీఎస్ లీలలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. సొసైటీలో పనిచేస్తున్న సిబ్బందికి 19నెలలుగా జీతాలు ఇవ్వలేదు. ఈ విషయం స్వయంగా వారు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. జీతాల కోసం సీఈవో, అధ్యక్షులను అడిగితే అప్పుడు, ఇప్పుడంటే దాట వేశారని, బయటచెబితే ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని మిన్నుకున్నామన్నారు. ఇదిలాఉంటే రికార్డులో జీతాలు ఇచ్చినట్లు చూపించారని, 2023ఏప్రిల్ నుంచి అక్టోబర్ -24వరకు జీతాలు ఇవ్వలేదన్నారు. సొసైటీకి వచ్చిన డబ్బులు అవసరాలకు వాడుకున్నారని ఆరోపించారు. జీతాలు ఇవ్వకపోతే రోడ్డునపడుతామని విచారణకు వచ్చిన అధికారులను వేడుకున్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, నవంబర్ 14 : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం తెలకపల్లిలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కాగా మార్కెట్ యార్డులో ఎమ్మెల్సీ సమావేశం-2 ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ యాదయ్య, సంఘం కార్యదర్శి అఫ్రీన్, కోశాధికారి భాగ్యలక్ష్మి, ఏపీఎం, నిరంజన్, సీసీ నర్సింహా, వీవోఏ ఫర్హాద్ బేగం, మాజీ ఎంపీపీ పర్వతాలు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై శంషుద్దీన్

చారకొండ, నవంబర్ 14 : ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శంషుద్దీన్ అన్నారు. గురువారం మండలంలోని బోడబండతండాలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తనెంబర్‌తో ఫోన్‌చేస్తే ఆధార్‌కార్డు, బ్యాంక్‌అకౌంట్, ఓటీపీలు తదితర వ్యక్తిగత వివరాలు చెప్పొద్దన్నారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీగా చంద్రశేఖర్ నరేష్, కోశాధికారిగా కుమర్‌సాగర్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా మదన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ఇంజినీర్లకు, సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ ఇంజినీర్ల అసోసియేషన్ ఎన్నిక

దోమలపెంట, నవంబర్ 14 : మండలంలోని దోమలపెంట జెన్‌కో శ్రీశైలం భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో రాష్ట్ర విద్యుత్‌పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్‌ను ఎన్నుకున్నారు. బ్రాంచ్ సెక్రటరీగా మదన్

విద్యార్థులు బాల్యాన్ని ఆనందంగా గడపాలి

- బాలల దినోత్సవ వేడుకల్లో జిల్లా జడ్జి రాజేశ్‌బాబు
- ఘనంగా చాచానెహ్రూ జయంతి

బాలల దినోత్సవంలో మాట్లాడుతున్న జడ్జి రాజేశ్‌బాబు

నాగర్‌కర్నూల్, నవంబర్ 14 : విద్యార్థులు తమ బాల్యాన్ని ఆనందంగా గడపాలని, ఇదే సమయంలో భవిష్యత్‌కు బంగారుబాటలు వేసు కోవాల్సిన అవసరం ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు అన్నారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా న్యాయ సేవాసదన్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జితోపాటు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి జడ్జి సబిత పాల్గొన్నారు. అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. దేశంలో బాలలకు పలుహక్కులు ఉన్నాయని, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఉచిత న్యాయ సేవల కోసం 15100 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించి ఉచిత న్యాయ సేవలను పొందాలన్నారు. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లాలో తాము పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సీనియర్ ప్రిన్సిపాల్ సివిల్‌జడ్జి సబిత మాట్లాడుతూ.. బాలలు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి బాల్యం అత్యంత కీలకమన్నారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు, ప్రభుత్వ ప్లీడర్ బ్రహ్మేశ్వర్‌రావు, ఉచితన్యాయ సలహా న్యాయవాది మధుసూదన్‌రావు, సీఐ కనకయ్యగౌడ్, ఎంఈవో భాస్కర్ రెడ్డి, హెచ్ఎంలత, బార్‌అసోసియేషన్ కార్యదర్శి పర్వత్‌రెడ్డి, న్యాయవాదులు శ్యాంసుందర్‌రావు, రాంచందర్, సత్యనారాయణ, ఖాజ పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

తాడూరు, నవంబర్ 14 : మండల కేంద్రం తోపాటు మండలంలోని అన్ని గ్రామాల పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, నవంబర్ 14 : మండలంలో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ, ఆర్‌సీతండాలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రప టానికి పూలమాల వేశారు. ఆర్‌సీతండా పాఠశాలకు మాజీ ఉపసర్పంచ్ అమృతమ్మ స్మార్ట్ టీవీని అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణశెట్టి, హెచ్ఎంలు సుధీర్, సుజాత పాల్గొన్నారు.

కొలాపూర్‌లో..

కొల్లాపూర్, నవంబర్ 14 : మండలంలో సింగోటం జెడ్పీ ఉన్నతపాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలకిష్టయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శ్రీవాణి విద్యాలయంలో జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఎల్లూరులో నిర్వహించారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, నవంబర్ 14 : మండలంలోని పెద్దకార్పాముల, జొన్నలబొగుడ తదితర గ్రామాల్లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. పిల్లలు డ్రాపౌట్స్ తగ్గించాలని జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి రమణ పేర్కొన్నారు.

క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో..

కల్వకుర్తి, నవంబర్ 14 క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో మార్చాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు డివిజన్ అధ్యక్షుడు రాజేందర్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామలా దేవి, రఘురాం పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, నవంబర్ 14 : మండలకేంద్రంలోని మోడల్ పాఠశాల, గుండాలలో ఏకలవ్య గురుకుల పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్ ఉన్నారు.

వంగూరులో..

వంగూరు, నవంబర్ 14 : మండలంలోని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉప్పల్‌పహాడ్ ప్రభుత్వ పాఠశాలలో బీఆర్ఎస్ నేత నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం లలిత పాల్గొన్నారు.

బాలలను ఎదగనిద్దాం

అచ్చంపేట రూరల్/అచ్చంపేటటౌన్ నవంబర్ 14 : బాలలు అన్నిరంగాల్లో ఎదగడానికి వారిని ప్రతి ఒక్కరూ అండగా నిలుద్దామని స్త్రీ, శిశు, సంక్షేమశాఖ జిల్లా అధికారిణి రాజేశ్వరి అన్నారు. గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బాలసదన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, బాలలసంరక్షణ అధికారి శ్రీశైలం, సీడీపీవోలు దమయంతి, లక్ష్మి, ఏసీడీపీవో కమల, సూపర్‌వైజర్లు అమృత, బిపాషా, సూపరింటెండెంట్ భాగ్య, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా చౌటపల్లితండా అంగన్‌వాడీలో సూపర్‌వైజర్ రాజేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ మౌనిక, సిబ్బంది సృజన,రేణుక, జాకీర్ పాల్గొన్నారు. ఎంఎస్‌ఎన్ పాఠశాలలో మాజీ జెడ్పీ టీసీ మంత్రియానాయక్ మాట్లాడారు. పాతబస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్‌నాయకులు నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అండర్14 వాలీబాల్ క్రీడల్లో రాష్ట్రస్థాయికి దేవేందర్ ఎంపిక య్యారన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం, సీడీపీవో దమయంతి పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూరు, నవంబర్ 14 : మండలంలోని గ్రామాల్లో చిల్డ్రన్స్‌డే ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించారు.

మంతటిలో..

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 14 : మండలంలోని మంతటి ప్రాథమిక పాఠశాలలో నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు దీపిక పాల్గొన్నారు.

దోమలపెంటలో..

దోమలపెంట, నవంబర్ 14 : మండలంలోని దోమలపెంటలో నెహ్రూజయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఏవీ పాఠశాలలో హెచ్ఎం ప్రసాద్ నెహ్రూ చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, నవంబర్ 14 : మండలంలోని అంబట్‌పల్లిలో అంగన్‌వాడీలో, లింగాలలో జెడ్పీ పరిషత్‌లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ గిరిజా ప్రమీల, జయమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

ఉప్పలపహాడ్‌లో నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నర్సిరెడ్డి

అచ్చంపేటలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

అంబట్‌పల్లిలో బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

తాసీల్దార్‌పై దాడిచేసిన వారిని అరెస్ట్‌చేయాలి

పెద్దకొత్తపల్లి, నవంబర్ 14 : జోగుళాంబ జిల్లా ఇటిక్యాల మండల తాసీల్దార్ నరేందర్‌రపై అగౌరవంగా ప్రవర్తించిన ప్రభాకర్‌రెడ్డి అతని అనుచరులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ దళిత సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశన్న డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉన్న తాసీల్దార్ పనులకు ఆటంకం కల్గించడమే కాక కులం పేరుతో దూషించారని ఆయన ఆరోపించారు. వెంటనే పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పండ్లు పంపిణీ చేసిన జడ్జి

బిజినేపల్లి, నవంబర్ 14 : మండలకేంద్రం సమీపంలోని వృద్ధాశ్రమాన్ని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి జడ్జి సబిత గురువారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పరిసరాలను పరిశీలించారు. వృద్ధులకు నాణ్యమైన భోజనాన్ని ఇవ్వాలన్నారు. ప్రతి రెండు వారాలకు ఒక సారి మెడికల్‌క్యాంపు నిర్వహించి మందులు అందజేస్తామని తెలిపారు.

విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేత

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 14 : పట్టణంలో ఆర్ఐడీ స్కూల్ స్వర్ణోత్సవాల భాగంగా అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలు పీజీ కాలేజి, డిగ్రీకాలేజి, ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం వ్యాసరచనలు పోటీలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన వారికి ప్రశంసాపత్రాలను ఎంఈవో ఇమాన్యూయెల్, పాపల్‌రావు, అర్జున్ గౌడ్‌ప్రశంసాపత్రాలను అందజేశారు. కాగా ఈ నెల ఈ నెల 27,28,29 తేదీల్లో ఆర్ఐడి స్కూల్ స్వర్ణోత్సవాల్లో ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, మైహోమ్ సంస్థ అధినేత జూపల్లి రామేశ్వరావు పాల్గొంటారని పేర్కొన్నారు.

సిలిండర్ల వినియోగంపై అవగాహన

కల్వకుర్తి, నవంబర్ 14 : కల్వకుర్తి పట్టణంలోని లక్ష్మీ నర్సింహా గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో గురువారం వెల్ధండ మండలం కొత్ర గ్రామంలో ఎల్‌పీజీ గ్యాస్ విని యోగంపై మహిళలకు అవగాహన కల్పించారు. సేఫ్టీ క్లీనిక్ పేరుతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఇండెన్ గ్యాస్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్యాస్ విని యోగించే విధానంపై మహిళలకు వివరించారు.

సర్వేలో వ్యక్తిగత వివరాలు సేకరించొద్దు

కల్వకుర్తి, నవంబర్ 14 : కులగణన సర్వే పేరుతో వ్యక్తిగత వివరాలు సేకరించడం తగదని సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి పరుశురాములు అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. సర్వేలో వ్యక్తిగత వివరాలు సేకరించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. సర్వేపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్న నేప థ్యంలో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

అవార్డుతో బాధ్యత పెరిగింది

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 14 : ఢిల్లీలోని డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ ఆడిటోరియంలో విశ్వకర్మ గ్లోబల్ లీడర్ అవార్డుతో బాధ్యత పెరిగిందని వీవీ రీసెర్చ్ విద్యా పార్క్ ఆవిష్కర్త దేవేంద్రచారి అన్నారు. విద్యా పార్కుతో ఆట ఆడుతూ చదువు ప్రాక్టీస్ చేసుకు నేందుకు చేసిన మల్టీ గ్యాలరీ క్యారం బోర్డు, విద్యారంగంలో చేస్తున్న సేవలకు గుర్తింపు వూ అవార్డు లభించిందన్నారు.

ఆలయంలో కార్తీక పూజలు

బిజినేపల్లి, నవంబర్ 14 : మండలంలోని వడ్డెమాన్‌లో శ్రీదేవీ, భూదేవి సమేత ఆలయంలో గురువారం కార్తీక పూజలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దీపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమంతుడి విగ్రహానికి ఆకు పూజలు చేశారు. అనంతరం ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కేశవచారి, లక్ష్మీకాంత్ ఉన్నారు.

పరదేశీనాయుడి సేవలు మరువలేనివి

- నివాళులర్పించిన ఎస్పీ రఘునాథ్

పరదేశీనాయుడి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ, పోలీస్ సిబ్బంది

నాగర్‌కర్నూల్, నవంబర్ 14 : ఎస్పీ పరదేశీనాయుడి వర్ధంతిని గురువారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 1993లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తూ కొల్లాపూర్ మండలం సోమశిల శివారులో నక్సల్స్ పేల్చిన బాంబులో తీవ్రంగా గాయపడిన పోరాడి వీరమరణం పొందారని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ గుర్తు చేసుకున్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసు కొని పోలీసులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో అదనపుఎస్పీ రామేశ్వర్, ఆర్ఎ డీ డీఎల్ఎస్పీ భరత్, డీసీఆర్‌బి సీఐ ఉపేందర్, ఎస్‌బి సీఐ శ్రీనివాస్, ఏఆర్ఐ జగన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

లింగాల, నవంబర్ 14 : యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి నేరాలకు సంబంధించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రత పరిరక్షణకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరా ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసులు వివాద స్పదంగా మారకుండా విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి బాధితులపై మర్యాదగా వ్యవహరించాలని ఆదేశించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులతో స్నేహపూర్వకంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రవీందర్, ఎస్సై నాగరాజు ఉన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- టీఎంయూ రాష్ట్ర నాయకుడు మోహన్‌లాల్

అచ్చంపేట రూరల్, నవంబర్ 14 : ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సోని యాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్12 లోపు ప్రభుత్వం పరిష్కరించాలని లేని యెడల 48గంటల దీక్ష చేపడతామని టీఎంయూ రాష్ట్ర నాయకుడు మోహన్‌లాల్ గురువారం ప్రకటనలో హెచ్చరించారు. ఈనెల 12న రాష్ట్ర కమిటీ సమావేశంలో పలు అంశాలను తీర్మానించామన్నారు. అన్ని ఆర్టీసీసం ఘాలతో చర్చించి ఐక్యవేదికను ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. 20న సమస్యలపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామన్నారు. 27న ప్రజా ప్రతినిధులందరిని కలిసి వినతిపత్రం అందించి సమస్యల సాధన కృషి చేయాలని కోరతామన్నారు. వచ్చేనెల 4న అన్ని డిపోలఎదుట పోరాట సన్నాహక దినం పాటిస్తామన్నారు.

మధ్యాహ్నభోజన పథకం చార్జీలు పెంచాలి

సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 14 : పెరుగుతున్న ధరలకనుగుణంగా పాఠశాల విద్యార్థుల మిడ్‌డే మిల్స్ చార్జీలను పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, ఎంఈవో కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుకూలంగా విద్యార్థులకు భోజన చార్జీలను పెంచాలన్నారు. అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో భానుచందర్, నిర్మల, కల్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

చోరీకి విఫలయత్నం

తిమ్మాజిపేట, నవంబర్ 14 : మండలంలోని పోతిరెడ్డిపల్లిలో గురువారం సాయత్రం చోరీకి విఫలయత్నం జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రాచూరి బాలస్వామి ఇంటికి తాళం వేసి కుటుంబస భ్యులతో కలసి పొలం వద్దకు వెళ్లారు. అది గమనించిన ఇద్దరు అగంతకులు ఇంటి తాళం విర గ్గొడుతుండగా పక్కఇంట్లో ఉన్న మహిళ గమనించి కేకలు వేయగా వారు అక్కడి నుంచి తప్పించుకుని బైక్‌పై పరారైనట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, గత మే నెలలో ఇదే ఇంట్లో పట్టపగలే చోరీ జరగడం గమనార్హం. అప్పుడు రూ.60వేలు, మూడుమాసాల కమ్ములు పోయినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తాడూరు, నవంబర్ 14 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న ఘటన చోటు చేసుకుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎట్టి ధర్‌పల్లికి చెందిన బీరయ్య సంబంధించిన ట్రాక్టర్ దుందుభి నదిలో నుంచి అక్రమంగా ఇసుక నింపుకొని వెళ్తున్న క్రమంలో గురువారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకున్నారు. ఇసుకట్రాక్టర్‌ను సీజ్ చేయడం తో పాటు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుస్వామి తెలిపారు.

రోడ్డుప్రమాదంలో వివాహిత మృతి

కల్వకుర్తి, నవంబర్ 14 : మండలంలోని తాండ్ర సమీపంలో కొండా డ్డెపల్లి గేట్ వద్ద కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి చెందింది. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.. కల్వకుర్తిలో నివాసం ఉంటున్న బాలస్వామి, ఆకుతోట స్వాతి (38) దంపతులు గురువారం ద్విచక్ర వాహనంపై అచ్చంపేట వైపు వెళ్తుండగా ఎదురుగా వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ప్రమాదంలో స్వాతి అక్కడికక్కడే మృతి చెందింది. బాలస్వామి తీవ్రంగా గాయపడగా పోలీసులు కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. స్వాతికి కుమారుడు, కూతురు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు అవార్డులు అందజేత

తాడూరు, నవంబర్ 14 : తెలంగాణ సాహిత్య, సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక, ఏకపాత్రాభినయం, వచన, పద్య, వ్యాస, రచన పోటీలల్లో పాల్గొన్న విద్యార్థులకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అవార్డులను అందజేశారు. మండలంలోని సిర్సవాడ జెడ్పీ పాఠశాల విద్యార్థిని సంధ్య, 9వ తరగతికి చెందిన మోబీనా బేగంకు కవి అందెశ్రీ, సాహిత్య సంగీత అకాడమీ ఆచార్య అలేఖ్య పుల్జాల చేతుల మీదుగా అందుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్ఎం రమేశ్, ఉపాధ్యాయుడు సత్యనారాయణ అభినందించారు.

ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన ఏడీఏ

తిమ్మాజిపేట, నవంబర్ 14 : మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను నాగర్‌కర్నూల్ ఏడీఏ వాసు గురువారం తనిఖీ చేశారు. మండలకేంద్రంలో ఇఫ్‌కో బజార్, రైతు సేవా కేంద్రాల్లో తనిఖీలు చేశారు. స్టాక్‌వివరాలను, రికార్డులను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు.

వైభవంగా సాయిబాబా వార్షికోత్సవాలు

దోమలపెంట, నవంబర్ 14 : మండలంలోని దోమలపెంటలో జెన్‌కోకాలనీలో సాయిబాబ మందిరం వార్షికోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం జెన్‌కో చీఫ్ ఇంజినీర్ రామసుబ్బారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానకార్యదర్శి లక్ష్మీనాయక్, ఎస్ఈ ఆదినారాయణ,